నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 13, జూలై 2025 పేజీలు - 8




# పొరపాటున ప్రమాదాలు చేస్తే... డ్రైవింగ్ లైసెన్స్ రద్దు.....

- ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి







***నల్గొండ జిల్లా బ్యూరో***

పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని, అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు. మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా

# ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు




***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***



నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్ స్టేషన్‌లో ఎలక్ట్రిక్ బస్సులను శనివారం ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు ఉన్నారు. నల్గొండ జిల్లాకు 40 బస్సులు రాగా, శనివారం 10 బస్సులకు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్ స్టేషన్ నుండి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వరకు బస్సు ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నడిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎం పి రఘువీర్ రెడ్డి, ఎం ఎల్ సి శంకర్ నాయక్, ఎంఎల్‌ఏలు బత్తుల లక్మారెడ్డి, వేముల వీరేశం, కుందూరు జై వీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభకు భారీ బందోబస్త్

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః ఈనెల 14న తిరుమలగిరిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పటిష్టంగా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా పార్కింగ్ ప్రదేశాలు, రోడ్డు మార్గాలు, హెలిప్యాడ్ ప్రాంతం, గ్యాలరీలు, సభ ప్రాంగణంల వద్ద రక్షణ చర్యలను పటిష్టంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఏర్పాట్లకు సంబంధించి అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, స్థానిక సిఐలు, ఎస్ఐలతో కలిసి మాట్లాడుతూ బందోబస్తు నిర్వహణలో సలహాలు, సూచనలు చేశారు. భద్రత విషయంలో ఏలాంటి లోపాలు తలెత్తకుండా ఇతర శాఖలతో కలిసి సమన్వయం చేసుకోని రక్షణ కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ పునరుద్ధరణ, సభకు వచ్చే వాహనాలను చూపిన పార్కింగ్ ప్రదేశంలో శ్రేణిలో పెట్టడం ముఖ్యమని అన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ రవిందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహ చారి, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.



# తుంగతుర్తి అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం

## తుంగతుర్తి 1200 కోట్ల అభివద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## దమ్ముంటే చర్చకు రావాలని సవాల్

## మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే సొంత గ్రామాల్లో రుణమాఫీ పూర్తి జరిగిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా

## తుంగతుర్తికి గోదావరి జలాలను విడుదల చేసి ముఖ్యమంత్రి సభకు రావాలి

## తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తుంగతుర్తి నియోజకవర్గం అభివద్దిపై స్థానిక ఎమ్మెల్యే శ్వేత పత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పి ముఖ్యమంత్రి తుంగతుర్తి సభకు రావాలని అన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీల పేరుతో 420 హమీలను ఇచ్చి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన

మిగతా 2లో



# కంటి వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడ ఉన్నత పాఠశాలలో నేడు జరగబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాట్లను ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిశీలించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కంటి వైద్య పరీక్షల కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భోజన వసతి, త్రాగునీరు వంటి వాటిని పరిశీలించారు. కంటి చూపుతో బాధపడుతున్న మునుగోడు ప్రజలకు అత్యాధునికమైన శస్త్ర చికిత్సను అందించే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన తల్లి పేరైన సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న విషయం తెలిసిందే. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, మేతర్ యాదయ్య, మహిళా యువ నాయకురాలు మెందు దీపిక ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ నాయకులు కొడాల అల్వాల్ రెడీ, కుక్కుడపు ముత్యాలు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ పగడాల లింగయ్య, మాజీ సర్పంచ్ ఐతపాక జంగయ్య, మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగూటి శేఖర్, గొట్టిముక్కుల దేవేందర్, చిరుపంగి శ్రీనివాస్, పందుల కృష్ణ, పాండు, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పిఆర్ఓ రామకృష్ణను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్టలోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్వో దుడుక రామకృష్ణను శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరి వెంట పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్, కళ్ళెం జహంగీర్, ఇంజ నరేష్, ప్రశాంత్, కోల కృష్ణ తదితరులు ఉన్నారు.



# నాఫ్స్కాబ్ డైరెక్టర్‌గా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

- జాతీయస్థాయిలో కోఆపరేటివ్ వ్యవస్థలో కీలక భూమిక పోషించనున్న చైర్మన్
- కుంభం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు
- హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర(డిసిసిబి) బ్యాంక్ చైర్మన్‌గా గత ఏడాది కాలంగా పనిచేస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి నాఫ్స్కాబ్ (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్) డైరెక్టర్‌గా నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం నాడు నాఫ్స్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ బీమా సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రగతి బాటలో పయనింపజేసేలా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్న నేపథ్యంలో ఆయనకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం కల్పించారు. ఢిల్లీ కేంద్రంగా ఉండే నాప్స్కాబ్ కో-ఆపరేటివ్ బ్యాంకుల నుంచి రైతుల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలలో డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ సాయి డైరెక్టర్‌గా ఇక నుంచి కీలక భూమిక పోషించనున్నారు. డిసిసిబి చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నుండి కుంభం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో పాటు అధికారులు ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సంక్షేమం కోసం అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొని నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌ను 3 వేల కోట్ల టర్నోవర్‌కు తీసుకువెళ్లారు. అదేవిధంగా ఇటీవల లండన్‌లో జరిగిన అంతర్జాతీయ కో-ఆపరేటివ్ సదస్సులో నాలుగు రోజుల పాటు రాష్ట్రం తరఫున పాల్గొన్నారు. ఆయా దేశాలలో కో-ఆపరేటివ్ బ్యాంకుల తరఫున జరుగుతున్న సంక్షేమ పథకాలను ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం ప్రణాళికలను రూపొందించారు. జాతీయస్థాయిలో నాప్స్కాబ్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల పాలకవర్గ డైరెక్టర్లతోపాటు, అధికారులు ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ డైరెక్టర్గా నియామకం ఆయన మాట్లాడుతూ తనను నియమించిన మేనేజింగ్ డైరెక్టర్ బీమా సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ పదవితో ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో జాతీయస్థాయిలో కో-ఆపరేటివ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఉత్తంకుమార్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### జపాన్ కరాటే అసోసియేషన్

# ఇండియా షోటోకాన్ బెల్టు టెస్ట్ 30 మంది విద్యార్థుల ప్రతిభా



చండూర్, మేజర్‌న్యూస్ : జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోకన్ ఆధ్వర్యంలో భవాని ఫంక్షన్ శనివారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులు మున్సిపల్ తాజా మాజీ చైర్మెన్ తోకల చెంద్రకళ వెంకన్న పాల్గొన్న అనంతరం గీత విద్యాలయం ప్రిన్సిపాల్ పోలోజు నర్సింహా చారి మాట్లాడుతూ కరాటే అనే విద్య మానసిక శారీరక దృఢత్వం కోసం ఎంతగానో దోహద పడుతుందని విద్యార్థి దశలోనే తమ జీవిత గమ్యాన్ని ఒక గోల్గా ఎంచుకొని ప్రతిభ కనబరచాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు కురుపాటి సుదర్శన్, నల్పరాజు సతీష్, ఐతరాజు మల్లేష్, తెరాస యూత్ నాయకులు బోడ శ్రీకాంత్, గంట విజయ్, వెంకన్న, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు. అనంతరం కరాటే మాష్టర్ కారింగు రవిని ఘనంగా సన్మానించారు.

# స్వామివారి సేవలో చీఫ్ ఇన్‌ఫర్‌మేషన్ కమిషనర్ ఆర్.టి.ఐ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చంద్రశేఖర్ రెడ్డి చీఫ్ ఇన్‌ఫర్‌మేషన్ కమిషనర్ ఆర్‌టిఐ వీరికి ఆలయ అర్చకులు, అధికారులు స్వస్తితో స్వాగతం పలికినారు. వీరికి ఎస్.వెంకట్రావ్ ఐఏఎస్ ఈవో ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు గావింపబడినవి. వేద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా డిఈఓ భాస్కర్ శర్మ స్వామి వారి చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదం అందజేశారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి వసంతోత్సవ సేవ

**భువనగిరి జిల్లా బ్యూరో**



స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయమానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి దీవెనలను అందుకున్నారు.


# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పై అనుమానాలున్నాయి

## సట్టు తిరుమలేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తేవాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంలో బీసీలకు ద్రోహం చేసే కుట్ర కనిపిస్తుందని రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై శనివారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ఓసీల సంఖ్యను పెంచుకోవడం జరిగిందన్నారు. బీసీ కులగలను పేరుతో 160 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తప్పుల తడకగా బీసీల శాతాన్ని తక్కువ చేశారని, నిండు అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి తీర్మానం చేసి ఇప్పుడు ఆర్డినెన్స్ అని కొత్త డ్రామాకు తెరలేపాలని, స్థానిక సంస్థలను ఎదుర్కొనే దమ్ము లేక ఆర్డినెన్స్ తీసుకురావడంతో న్యాయ పరమైన సమస్యలు తలెత్తి కోర్టుకు వెళితే స్థానిక సంస్థలను నిలిపివేయవచ్చు అనే ఆలోచనతో ఆర్డినెన్స్ పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారని బీసీల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి గోపాల్ గౌడ్, నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, యాదగిరి గౌడ్, బొంగోని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, ఆత్మ డివిజన్ అధ్యక్షుడు మేక వెంకటేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు, పల్లె సంతోష్, గంధముల సురేష్, అంకతి సుదర్శన్, రాజు, పాండు, కనకయ్య, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో కొండ్రపోల్ గ్రామస్తురాలు కరుణ భర్త వెంకట్ రెడ్డికి మంజూరైన రూ54,000ల ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసి మాజీచైర్మన్ నామిరెడ్డి మట్టారెడ్డి, మాజీ సర్పంచ్ పరంగి రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ నెత్తికొప్పుల పాపయ్య యాదవ్, నాయకులు మామిడాల విద్యా సాగర్, పరంగి దిలీప్, సైదులు, పరంగి సురేష్, దోరేపల్లి వంశీ బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : రేపు తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని అన్నారు.గత పది ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఏనాడు ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వంలో రేపు జరిగే తిరుమలగిరి బహిరంగ సభలో రెండున్నర లక్షల మందికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి జోడెద్దుల వలె పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించి అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్ననాడు బీసీలను ఏనాడు పట్టించుకోలేదని నేడు సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీ పక్షపాతిగా నిలిచారని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ రావు, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు మూడు శంకర్‌నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, రామచంద్రు, లింగయ్య, చంద్రరెడ్డి, రాజునాయక్, లవకుశ, గంగయ్య, క్రాంతి, నరేష్, ముక్కలపల్లి గణేష్, పాల్వాయి దిలీప్, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గల ప్రగతి విద్యాలయంలో 2007-2008 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యను బోధించిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడం ద్వారా బాల్యాన్ని నెమరు వేసుకుంటూ స్నేహభావంతో అందరూ కలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ గుత్త మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగర్ల లింగయ్య, హిందీ అధ్యాపకులు ఎండి బషీరుద్దీన్, ఎండి రఫిక్, శ్రీరాములు, గణితం అధ్యాపకులు ఉయ్యాల చంద్రశేఖర్ గౌడ్, సైన్స్ అధ్యాపకులు యాదగిరి, ప్రపంచ భాష అధ్యాపకులు యాదగిరి, పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శంకు చక్రం నామాల ఏర్పాటుకు చర్యలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట కుండ పైన ప్రసాదాల విక్రయం చేసే భవనం పైన స్వామివారి శంకు చక్రం నామాల గుర్తులను లైటింగ్స్ రూపంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు శుక్రవారం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, దేవాదాయశాఖ స్థపతి, అదే విధంగా అనువంశిక ధర్మకర్త భాస్కర రాయని నరసింహమూర్తి, ప్రధాన అర్చకులు తదితరులు ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. గతంలో సుదూర ప్రాంతాల నుంచి చూసిన రాత్రిపూట కొండపైన స్వామివారి శంకు చక్రం నామాల గుర్తులు వివిధ రంగుల లైట్లతో దేదీప్యమానంగా వెలుగుతూ కనబడేవి వాటిని చూస్తూ సుదూర ప్రాంతాలలో ఉన్న భక్తులు కూడా స్వామివారిని స్మరించుకుంటూ దండం పెట్టుకునేవారు. తిరిగి ఈ శంకు చక్రం నామాల గుర్తులను కొండపైన ప్రసాదాలు విక్రయించే ఎత్తైన భవనంపై తిరిగి ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం వారు ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. గతంలో లాగా శంకు చక్రం నామాలు పునరుద్ధరణ చేయాలని నిర్ణయించారు. తక్షణమే ఈ మేరకు కొండపైన ప్రసాదాల విక్రయించే భవనం పై భాగంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సిబ్బందికి సూచించారు. త్వరలో వీటిని ఏర్పాటు చేస్తామని తిరిగి భక్తులు యాదగిరిగుట్టకు వచ్చే మార్గంలో, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కూడా స్వామివారి శంకు చక్రం నామాల గుర్తులలో వివిధ రకాల రంగులతో దేదీప్యమానంగా వెలిగేలా వీటిని ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు

# లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేయూత

## – ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ సభ్యులు పాఠశాలలో చదువుకుంటున్న 200 మంది విద్యార్థులకు షూ, సాక్స్, టై, బెల్ట్, బ్యాడ్జి, ఐడి కార్డు బహూకరి స్తామని ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సేవారంగంలో ఇప్పటికే నల్లగొండ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే ఒక ఉన్నతమైన క్లబ్‌గా పేరుగాంచిన లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ సేవారంగంలో అందరికి ఆదర్శయానీయమైన సేవలు అందించడం హర్షణీయమన్నారు. ఇప్పటికే మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అత్యధికంగా నూతన అడ్మిషన్ పొంది జిల్లాలోనే గుర్తింపు తెచ్చుకొని పలువురి ప్రశంసలు పొందినదన్నారు. పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు క్లబ్ లోని ముఖ్యులు రూ.82,000 జమ చేసి ప్రతి విద్యార్థికి షూ, సాక్స్, టై, బెల్ట్, ఐడి కార్డు బ్యాడ్జి ప్రధానం చేస్తున్నాము అని శనివారం గోవాలో జరిగిన వారి ఇన్స్టలేషన్ ప్రోగ్రాంలో ప్రకటించడం అభినందనీయమన్నారు. అందుకు మునుగోడు విద్యార్థుల తల్లితండ్రుల తరుపున, మా విద్యార్థుల తరుపున, మా ఉపాధ్యాయుల తరుపున, ముఖ్యంగా ఆ క్లబ్‌లో నేను మెంబర్‌గా ఉన్నందుకు గర్వ పడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ వాళ్లకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

# హాలియాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రారంభోత్సవం





హాలియా, మేజర్‌న్యూస్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ హైదరాబాద్ పరిధిలోని తాజా శాఖ అధికారిక ప్రారంభోత్సవం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.పరమశివం చేతుల మీదుగా హైదరాబాద్ జోన్ హెడ్ సునీల్ కుమార్ చుగ్ సమక్షంలో పంజాబ్ నేషనల్ బ్యాంకును ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జోన్ హెడ్ సునీల్ కుమార్ చుగ్, హైదరాబాద్ సర్కిల్ హెడ్ అరవింద్ కల్రా, జనరల్ సెక్రటరీ జి.వెంకన్న, నల్గొండ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ జె.నాని కిషోర్, తీగల తిలక్, స్థానిక కస్టమర్లు హాజరయ్యారు. తదనంతరం పంజాబ్ నేషనల్ బ్యాంక్ వ్యవస్థాపకుడు పంజాబ్ కేసరి లాలా లజపతి రాయ్ జీ చిత్రంపై పుష్పగుచ్ఛం ఉంచారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్ హెడ్ అధికారులు ఇద్దరూ స్థానిక పౌరులు, కస్టమర్లకు కస్టమర్ సేవ / సంతృప్తి ఆధారంగా పిఎన్‌బి యొక్క నిబద్ధత గురించి చెప్పారు.

# నలుగురు జూదరులు అరెస్ట్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : జూదమాడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారులో జూదమాడుతున్న సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్లు, 100,500 నగదు పట్టుకున్నారు. అట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పిఆర్ఎస్ఐ చైర్మన్‌ని కలిసిన హైకోర్టు న్యాయవాది



చివ్వెంల, మేజర్‌న్యూస్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం డిపార్టు మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి పిఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ నకిరేకంటి ఉపేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా సంస్థలో సభ్యునిగా మొదలైన ప్రస్థానం నేడు హైదరాబాద్ చాప్టర్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటిలో గత 13 సంవత్సరాలుగా బాధ్యతాయుతంగా విద్యార్థిని, విద్యార్థుల కోసం ఎంతో కృషి చేస్తూ వారి భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

## అనంతుల మధు

చివ్వెంల, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ అమలు చేయకపోతే ఈనెల 14న సూర్యాపేట జిల్లాలో జరిగే సిఎం సభను అడ్డుకుంటామని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట పట్టణములోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ నల్ల జెండాతో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంగా విద్యార్థి, నిరుద్యోగ యువతకు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నా అమలు చేయడంలేదన్నారు. తక్షణమే అమలు చేయాలని లేకపోతే ఈనెల 14న సూర్యాపేట జిల్లా, తిర్మలగిరిలో జరిగే సిఎం రేవంత్‌రెడ్డి సభను అడ్డుకుంటామని, విద్యార్థి, నిరుద్యోగ యువతతో కలిసి నల్ల జెండాలు ఎగురవేసి నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాషపంగు సునీల్, ఏనిగ సంతోష్‌రెడ్డి, పంతం యాకయ్య, తెలంగాణ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్, జిల్లా నాయకులు ధరావత్ శివ నాయక్, చెరుకు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలి

## కందుకూరి యాదగిరి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఈనెల 21వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించబోయే తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ద్వితీయ మహాసభను సంఘాలకు అతీతంగా జర్నలిస్టులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువులేనిదన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ఏర్పాటుకు ప్రధాన పాత్ర పోషించిన ఫోర్త్ ఎస్టేట్ స్థానంలో ఉన్న మీడియాను ప్రభుత్వాలు విస్మరించడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి జర్నలిస్టు కుటుంబానికి 4 గ్యాస్ సిలిండర్లు సంవత్సరానికి ఉచితంగా ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు గృహాలు, హెల్త్ కార్డులు అంతటా పనిచేసే విధంగా ఇవ్వాలన్నారు. పోలీసు వారు దురుసుగా ప్రవర్తించకుండా అక్రిడేషన్లతో నిమిత్తం లేకుండా పనిచేసే ప్రతి ఒక్క జర్నలిస్టుకు పోలీసు బరోసా కార్డులు ఇవ్వాలని కోరారు. నియోజక వర్గాల్లో పక్క ప్రెస్‌క్లబ్ భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. యూనియన్లు, అసోసియేషన్‌లకు అతీతంగా ప్రతి జర్నలిస్టు తమ హక్కులను సాధించుకునేందుకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్, నియోజక వర్గ అధ్యక్షుడు యాతాకుల మధుసూదన్, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కొమ్మగాని సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు బచ్చలకూరి వెంకన్న, ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షుడు కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణరావు మృతి ఉద్యమాలకు తీరనిలోటు



పాలకవీడు,మేజర్ న్యూస్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డా నారాయణరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణరావు తె లంగాణ సాయుధ పోరాటంలో వీరోచితమైన పాత్రను నిర్వహించారని, పిఏసిఎస్ చైర్మన్‌గా, ఎంపిపిగా పనిచేసి ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఎన్ని ఒడుదుడు కులు వచ్చిన ఎర్రజెండాను విడవకుండా తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

# గిరిజనుల పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్

పాలకవీడు,మేజర్‌న్యూస్: గిరిజనుల,పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని మాజీ జడ్‌పిటిసి మాలోతు బుజ్జిమోతీలాల్‌నాయక్ అన్నారు.శనివారం మండలంలోని బెట్టెతండాకు చెందిన మాలోతు వినోద్ రూ.60వేలు, బానోతు సైదా రూ.60వేలు, మాలోతు సరోజ రూ.37వేలు, బండావత్ రవిలకు రూ.35వేలు సిఎం సహాయనిధి నుండి చెక్కులు మంజూరు కాగా శనివారం ఆయన లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండావత్ శివాజీ, బండావత్ నగేష్, బండావత్ శ్రీను, బాలాజీ, నాగయ్య,కిషన్, రమణ, విక్రమ్, వినోద్, మధు పాల్గొన్నారు.

# కన్ను మూసిన కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణరావు

- కన్నీరు పెట్టిన చిలుకూరు మండలం
- కడసారి చూపుకు కదిలి వచ్చిన సిపిఐ నాయకులతోపాటు అన్ని పార్టీల నాయకులు
- పాడే మోసిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణరావు, పల్లా వెంకట్ రెడ్డి
- వేలాదిమంది తరలివచ్చిన అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పలువురు నేతలు
- 8వ ఆంధ్ర మహాసభ నుండి ఉద్యమ కెరటంలా ఎదిగి ప్రారంభమైన ఆయన రాజకీయ జీవితం
- నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్న దొడ్డ
- అన్నా వదినలు దొడ్డ నరసయ్య పద్మల అడుగుల్లో ఎర్రజెండా పట్టిన దొడ్డ
- నాటి నుండి నేటి వరకు 6 దశాబ్దాలకు పైగా మచ్చలేని నాయకుడిగా ప్రజలకు సేవలు
- సాధారణ వ్యక్తిగా, సౌమ్యుడిగా అజాతశత్రువుగా పేరుపొందిన దొడ్డ
- ప్రజా ప్రతినిధిగా పదవులకు వన్నె తెచ్చిన వ్యక్తి
- చనిపోయే వరకు నిడారంబర జీవితం
- ఎటు వెళ్లిన సామాన్యుడిలా ఆటోలోనే ప్రయాణం


పాడే మోస్తున్న జాతీయ కార్యదర్శి నారాయణ, పల్లా వెంకటరెడ్డి తదితరులు


నివాళులుఅర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావు తదితరులు


దొడ్డ నారాయణరావు (96)


అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, మేజర్న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు యోధుల్లో పేరుందిన వ్యక్తులలో ఒకరైన కామ్రేడ్ దొడ్డ నారాయణరావు శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలియగానే ఆయన సొంత గ్రామమైన చిలుకూరుతో పాటు మండల మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. ఆయనను కడసారి చూసేందుకు ఆరు దశాబ్దాలకు పైగా ఆయన సేవలందించిన సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, పస్య పద్మ, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే లు వేనేపల్లి చందర్రావు, మల్లయ్య యాదవ్, జూలకంటి రంగారెడ్డి, ఉజ్జిని నారాయణరావు, జిల్లా నాయకులతో పాటు కార్యకర్తలు, అన్ని పార్టీల నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు మేధావులు చిలుకూరులోని వారి స్వగృహానికి తరలివచ్చి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన ఆయన అంతిమ యాత్రలను పాల్గొన్నారు. జాతీయ కార్యదర్శి నారాయణ, వెంకట్ రెడ్డిలు స్వయంగా పాడే మోశారు. దొడ్డ నారాయణరావు అమరహై అంటూ చేసిన నినాదాలు మారుమోగాయి.

***దొడ్డ రాజకీయ జీవిత చరిత్రలో కొంత భాగం***

1941లో చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ఎనిమిదో ఆంధ్ర మహాసభను ఏర్పాటు చేయాలని దొడ్డ నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు జరుగుతుండగా బేతవోలు జమీందారు వ్యతిరేకించడంతో ఆనాడు ఉద్యమంలో చురుకుగా ఉన్న అన్న దొడ్డ నరసయ్యతో కలిసి చిలుకూరు మండల కేంద్రంలో ఎనిమిదో ఆంధ్ర మహాసభ నిర్వహణలో నారాయణరావు చురుకుగా పాల్గొన్నారు. భూస్వామ్య పెట్టు బడిదారులకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. 1945లో ఖమ్మంలో జరిగిన 12 ఆంధ్ర మహాసభకు హుజూర్నగర్ తాలూకా నుండి 20 మంది యువకులతో దొడ్డ నారాయణరావు ఆధ్వర్యంలో పాదయాత్రగా తరలి వెళ్లారు. 1947లో నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యోగంలో చురుకుగా పాల్గొన్నారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ప్రసిద్ధి గాంచినదే తెలంగాణ సాయుధ పోరాటం. ఆ పోరాట పథంలో ఆంధ్ర మహాసభ అనిర్వచనీయ పాత్ర పోషించింది. అది 1930 లలో భాషా ఉద్యమంగా పుట్టినా 1940లలో నిజాం వ్యతిరేక రాజకీయ ఉద్యమంగా మలుపు తిరిగింది. ఆ మలుపు త్రిప్పిన చరిత్ర ఆనాటి చిలుకూరు ఆంధ్ర మహాసభకే దక్కుతుంది. అది త్రిప్పిన మలుపు తెలంగాణ విప్లవ సాయుధ పోరాటానికి వన్నె తెచ్చింది. అందులో రాజకీయంగా వికసించిందే దొడ్డ కుటుంబం. అది వీర తెలంగాణా విప్లవ చరిత్రలో రాజకీయ చరిత్ర సంతరించుకోవడం వరకే పరిమితం కాలేదు. ఆ తర్వాత చిలుకూరు మండలంలో సిపిఐ కి తిరుగులేని కంచుకోటగా తయారు చేశారు. దొడ్డ నారాయణరావు చిలుకూరు సర్పంచ్ గా 26 సంవత్సరాలు, చిలుకూరు మండల ఎంపీపీగా పది సంవత్సరాలు, సింగిల్ విండో చైర్మన్గా ఐదు సంవత్సరాలు నీతి నిజాయితీ విలువలతో కూడిన పాలనను ప్రజలకు అందించారు. ఆ తర్వాతను సిపిఐలో ఉన్నటువంటి కొత్త తరం నాయకులను ప్రోత్సహించి రాజకీయంగా ముందుకు నడిపించడంలో నారాయణరావు కీలక పాత్ర పోషించారు. కమ్యూనిస్టు పార్టీ రాజకీయాల్లో అనేక స్థాయిల్లో పనిచేసినటువంటి వ్యక్తి, ఆయన రాజకీయ జీవితం ఖమ్మంలో జరిగిన ఆంధ్ర మహాసభకు హాజరై అక్కడి నుండి ప్రారంభమైన వారి జీవితం చివరి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారు. నిరాడంబరమైన జీవితం గడపడమే కాదు చనిపోయే వరకు ఎక్కడికి వెళ్లినా సామాన్యుడిగానే ఆటోలోనే ప్రయాణించేవాడు. నిస్వార్ధమైన సేవ అలాంటి దృక్పథం కలిగిన నారాయణరావు లేకపోవడం బాధాకరమని ఆయన చేసిన ఉద్యమాలు, ప్రజా సేవలు ఎన్నటికీ మరువలేనియని పాల్గొన్న నేతలు కొనియాడారు. అంత్యక్రియల్లో పాల్గొన్న నాయకులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ నలగొండ జిల్లా మాజీ కార్యదర్శి రత్నాకర్ రావు, మల్లెపల్లి ఆది రెడ్డి, భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, పల్లా నరసింహారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పోటు ప్రసాద్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, అందే సత్యం, ఒక్కమంతల కోటేశ్వరరావు, చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, ముత్తవరపు పాండురంగారావు, పోటు కళావతి, విస్తీల సృజన తదితర నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కూన అజయ్ మృతి బాధాకరం

**- విద్యుత్ ఘాతంతో మృతి చెందిన**

**అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి**

**- కంకణాల వెంకట్ రెడ్డి**



చింతపల్లి, మేజర్న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైఖ్య నగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి గ్రామం సమైక్యనగర్లో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి ఆయన కోరారు. అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## అనంతుల బిక్షమయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల బిక్షమయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం అనంతుల బిక్షమయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిక్షమయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- స్కాలర్‌షిప్‌ల రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు
- ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి
- స్కాలర్‌షిప్‌ల విడుదలకై ఈనెల 14 మండల కేంద్రాల్లో 21న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి
- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత

భువనగిరి జిల్లా బ్యూరో

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్‌లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు అందరికీ ఇవ్వాలని ఈనెల 14 మండల కేంద్రాల్లో 21న కలెక్టర్ రేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8 వేల కోట్లు, స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, స్కాలర్షిప్ రాక రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్‌మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో



13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టీఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు, ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయకుంటే ఆదుకోవాలని, లేనియెడల ఎక్కడికి అక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది. ఇంకా ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్, ఈర్ల కార్తీక్, భవాని శంకర్, ధరావత్ జగన్, బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వంశి చంద్రారెడ్డిని కలిసిన ప్రమోద్ కుమార్



భువనగిరి జిల్లా బ్యూరో

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు రోజులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత పరిశ్రమలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, సిడబ్ల్యూసి నెంబర్ చల్ల వంశీ చంద్రారెడ్డి తో భద్రాచలం, అశ్వరావుపేట, జై బాబు జై భీమ్ జై సబిదాం కోఆర్డినేటర్, కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, కొత్తగూడెం భద్రాచలం జిల్లా డిసిసి అధ్యక్షులు పోదం వీరయ్య, భద్రాచలం కొత్తగూడెం జిల్లాకు సంబంధించి పట్టణ మండల బ్లాక్ జిల్లా కార్యవర్గం మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవులకు సంబంధించి జిల్లా అధ్యక్షుడు స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రి వర్యులు సమక్షంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి చల్ల వంశీ చంద్రారెడ్డికి దరఖాస్తులకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేస్తున్నట్టు కొత్తగూడెం భద్రాచలం జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ తెలిపారు.

బీచ్ మహేల్లా ప్రభుత్వ పాఠశాల ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం అందజేత

భువనగిరి జిల్లా బ్యూరో

భువనగిరి పట్టణంలోని ఇందిర నగర్ కు చెందిన,కోళ్ల జహంగీర్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతడితో కలిసి బీచ్ మహేల్లా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న దోస్తులందరం కలిసి 20.000నగదు, 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీచ్ మహేల్లా పాఠశాల ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం, అయిన కోళ్ల జహంగీర్ అకాల మృతి కలిచి వేసిందని అన్నారు. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి లో అతడి 4పిల్లలు పరిస్థితి అయోమయంగా ఉందని గమనించి ఆర్థిక, సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన, క్లాస్ మేట్స్ అందరికి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు. అలాగే భవిష్యత్తులో కూడ వారి కుటుంబానికి అండగా ఉంటామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు సుమన్, రమేష్, విజయ్ కుమార్ జాలిగం విగ్నేష్, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, రాజు కుమార్ సంతోష్, రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాల్‌ను ప్రారంభించిన మంత్రులు

నల్గొండ జిల్లా బ్యూరో



నల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర అదనపు హాలును ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు శనివారం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అదనభాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి సూర్యాపేట జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంకినేని వెంకటేశ్వరరావు



కోదాడ, మేజర్‌న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. శనివారం కోదాడ పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో అయినా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా ప్రబారి రాజమౌళి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు, ఓరుగంటి కిట్టు, జిల్లా జనార్ధన్ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి సీట్లు సాధించిన విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఘన సన్మానం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో విజయం సాధించిన బట్టు అశ్రివల్లి, రమావత్ సుకుమార్, సద్దల గీతికలను శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీతికకు లయన్స్‌క్లబ్ తరపున రూ. 8వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడు సేవా ధోరణితో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, షేక్ యూసూఫ్, సరికొప్పుల నాగేశ్వరరరావు, శ్రీరామ్‌రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.